# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 22 జనవరి 2025


## అభివృద్ధియే లక్ష్యంగా పని చేద్దాం..



- పీఏసీఎస్ బలోపేతానికి తోడ్పడాలని విజ్ఞప్తి
- మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు అందించాలని ప్రభుత్వానికి సూచన

మిగతా 5లో



- కంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- నూతన పీఏసీఎస్ కార్యాలయం ప్రారంభించిన కేంద్ర మంత్రి,ఎమ్మెల్యే

## క్రికెట్ స్టేడియం గ్రౌండ్లో ఐమాక్స్ లైట్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కొండాపూర్ మెజర్ న్యూస్ :- మండల పరిధిలోని సిహెచ్ కోనాపూర్ గ్రామ శివారులో క్రికెట్ స్టేడియం గ్రౌండ్లో ఐమాక్స్ లైట్లను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా స్టేడియం నిర్వాహకులు హైమద్ ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్. పాండురంగం. గోవర్ధన్ రెడ్డి. సంతోష్ రెడ్డి. మానేయ్య. నగేష్. జయరాములు. వీరేశం. శ్రీనివాస్ చారి క్రికెట్ ఆటగాళ్లు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ



- గ్రామసభ లకు రాని వారు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




- కంది మండలం , చెరియాల గ్రామసభకు హాజరైన కలెక్టర్
- సాగకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మిగతా 5 లో

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు

### ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి




మిగతా 8లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడానికే గ్రామ సభలు



- సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ
- ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావద్దు
- జిల్లాలో ముమ్మరంగా మున్సిపాలిటీలో వార్డు సభలు, గ్రామసభలు నిర్వహణ , కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 4లో

## పదవులు బాధ్యతలను పెంచుతాయి

### ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు మహిపాల్ రెడ్డి



మిరుదొడ్డి, మేజర్ న్యూస్: బడ్జెట్ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు మహిపాల్ రెడ్డి అన్నారు.నూతనంగా మంగళ వారం రోజున ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఏకగ్రీవ ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర,జిల్లా ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవులు బాధ్యతలను పెంచుతాయని అన్నారు.అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని అన్నారు.కరోనా నాటి నుండి ప్రైవేట్ పాఠశాలల పరిస్థితి దయనీయంగా మారిందని అవేదన వ్యక్తం చేశారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ కు దమ్ముందా

**- దమ్ముంటే గజ్వేల్ కు రమ్మను ప్రతాప్ - మీ పాలనలో ఎప్పుడైనా గ్రామ సభలు పెట్టినారా - నమ్మి ఓటేస్తే ఫాం హౌజ్ లో పడుకోవడమేంటి...?**
**- గజ్వేల్ ఎమ్మెల్యేగా... కేసీఆర్ ఇక్కడి సమస్యలు పరిష్కరించాలి - ప్రజలకు అందుబాటులో ఉండకుండా సదుపాయాలు పొందుతున్న కేసీఆర్**
**: ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ ప్రజలు ప్రతాప్ రెడ్డిని చీకొట్టినప్పటికీ అతనిలో మార్పు రాలేదని, స్వయం ప్రకటిత నేతగా ప్రతిరోజు గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జినని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీని విమర్శించడంలో అర్థం లేదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ దబీసమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన ఏ పార్టీలో అడుగుపెడితే ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని, గతంలో జరిగిన సంఘటనలు ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా గజ్వేల్ ప్రజలు కేసీఆర్ కు నమ్మి ఓటేస్తే పత్తా లేకుండా పోయినట్లు ఎద్దేవా చేశారు. ఇక్కడి సమస్యలు పరిష్కరించాల్సిన కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితం కాగా, ఎలాంటి అర్హత లేని ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో కూర్చొని రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ ను విమర్శించడం నిత్య కృత్యమైందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గజ్వేల్ ఒరగబెట్టిందేమీ లేదని, కేవలం కమిషన్ల కోసమే భవనాలు రోడ్లు నిర్మించి పేదల సంక్షేమాన్ని పక్కన పెట్టినట్లు చెప్పారు. పేదలు గత పదేండ్లుగా డబల్ బెడ్ రూం ఇండ్ల కోసం ఎదురుచూస్తుండగా, మున్సిపల్ పై అధికారం, పెత్తనం కోసం లాటరీ పద్ధతిలో కేటాయించి కూడా ఇండ్లు ఇవ్వలేదని దుస్థితిలో ఉండగా, ఇందుకు ప్రతాపరెడ్డి ప్రదాన కారకుడని తెలిపారు. అంతేకాకుండా రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయినప్పటికి బాధితులను ఆదుకున్న పాపాన పోని హరీష్ రావు, ప్రతాపరెడ్డి ఏ ముఖం పెట్టుకొని మాట్లాడుతున్నారని నిలదీశారు. గజ్వేల్ ను అన్ని రకాల దోచుకున్న ఈ నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే విమర్శలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏడాది దాటినా ప్రజల్లోకిరాని కెసిఆర్ ప్రభుత్వ సదుపాయాలు పొందుతుండగా, దమ్ముంటే ఆయనను బయటకు రప్పించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండడంతో ఆత్మ రక్షణలో పడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే వారు జైలుకెళ్లడం ఖాయమని, పద్ధతి మార్చుకొని పక్షంలో త్వరలోనే ప్రతాప్ రెడ్డి అవినీతి, అక్రమాల బండారం బయటపెడతామని వివరించారు.

# వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపింది బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ అబ్బేంద గ్రామంలో ఓ కార్యక్రమానికి వెళ్లిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆ గ్రామానికి చెందిన ఆయన వీరాభిమాని వికలాంగుడు అయినటువంటి ఎర్రోళ్ల ప్రశాంత్ ని ఆత్మీయంగా కలిసి వారి బాధలను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కి వివరించారు ప్రశాంత్ మాట్లాడుతూ సార్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో మాకు వికలాంగుల పింఛన్ 500 ఉండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దానిని 4016 కు పెంచిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది అని తెలిపారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 4016 వేల రూపాయలు ఉన్న పింఛన్ ని 6000 వేల రూపాయలకు పెంచుతామని చెప్పి ఎన్నికలు జరిగి సంవత్సరం దాటిపోతున్న ఇప్పటివరకు 6000 వేల రూపాయలు కాదు కదా మాకు వచ్చే 4016 రూపాయల కూడా రెండు నెలలు ఇవ్వలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వంలో మీరు ఎమ్మెల్యే ఉన్నప్పుడు మాకు రవాణా సౌకర్యం కొరకు ఉచితంగా ఎలక్ట్రికల్ సైకిళ్లను పంపిణీ చేశారు అని వాటిద్వారా మాకు రవాణా సౌకర్యం మెరుగుపరిచి మా బాధలను తీర్చాలని తెలిపారు రేపు వచ్చే ఎన్నికల్లో మా వికలాంగులంతా ఈ మాట తప్పిన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామని మరల కేసీఆర్ ని మిమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని భూపాల్ రెడ్డి కి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుదర్శన్, ఉప సర్పంచ్ హనుమంతు, మాజీ ఎంపీటీసీలు మల్లన్న సాగర్, సంజీవ్ నాయకులు మల్లారెడ్డి, యేసు, నర్సింలు, నాంగి యేసు,సునీల్,మధు, లక్ష్మయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ఉల్లాంఘించి నీతులు మాట్లాడుతావా?



**- ముత్యంరెడ్డి కి మచ్చ తెస్తున్నావు... - డిపాజిట్ కోల్పోయిన నువ్వు ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ని విమర్శించే స్థాయా.. - అధికారం లో ఉండి మల్లన్న సాగర్ బాధితులకు పైసా సాయం చేశావా..**

దుబ్బాక అర్బీ. సూర్య మేజర్ న్యూస్: నవ్వి పోదురు గాక నాకేమి సిగ్గు అన్నట్లు ప్రోటోకాల్ లేకున్నా కొబ్బరి కాయలు కొడుతూ కాంగ్రెస్ నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి నీతులు మాట్లాడటం సిగ్గు చేటు అని బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతిలో డిపాజిట్ కోల్పోయిన నువ్వు ఆయనను విమర్శించే నైతికత ఎక్కడిది. తెలంగాణ ప్రజల పన్నులతో ఉపాధి హామీ కూలీల కష్టం తో మంజూరైన నిధులతో నువ్వు ఏ హొదా లో శంఖుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నావో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నోరు తెరిస్తే నీ తండ్రి చెరుకు ముత్యం రెడ్డి పేరు చెపుతున్నావ్, మచ్చ లేని ముత్యం రెడ్డి కి ప్రోటోకాల్ ఉల్లంఘించి మాయని మచ్చ తెస్తున్నావని ఆరోపించారు. అని కరువు కాటకాలతో ఉన్న తెలంగాణ మగాణి లో గోదావరి జలాలు పారించి సస్యశ్యామలం చేయాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కు పూనుకుంటే అడుగడుగునా అడ్డుకున్న చరిత్ర నీది కాదా, రైతుల పేరిట అక్రమ కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేయలేదా..? కాంగ్రెస్ హయాంలో కంటే మెరుగ్గా పరిహారం తో పాటు పునరావాసం కల్పించిన ఘనత కెసిఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. మల్లన్న సాగర్ బాధితుల మీద మొసలి కన్నీరు ఖార్చడం మానుకోవాలని ఎద్దేవాచేశారు. అధికారం లోకి వొచ్చి ఏడాది దాటినా వారికి పైసా మేలు చేశారా అని ప్రశ్నించారు. వారికి కెసిఆర్ హయాంలో వీలయినంత వరకు పరిహారం పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. మేము అధికారం లోకి వొస్తే మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం చేస్తామన్నారు కదా. ఎం చేశారో వారికి చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ప్రజా పాలన అంటూ అధికారం లోకి వొచ్చిన మీరు మీ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నీటి మూటలయ్యాయని ఆరోపణ చేశారు. కెసిఆర్ హయాంలో మల్లన్న సాగర్ తో పాటు ప్రతి గ్రామానికి సాగునీటి కోసం ప్రధాన కాలువలు నిర్మించారు.

ఉప కాలువలు లేక పోవడంతో చెరువు కుంటల్లోకి పంట పొలాలకు సాగునీటి అవకాశం లేదని చిన్న కాలువలు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వం కు ఏడాది కాలంగా విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. కొబ్బరి కాయలు కొట్టడం లో ఉన్న శ్రద్ధ కాంగ్రెస్ నాయకులకు రైతుల మీద లేదన్నారు. కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యి అన్నట్లు ప్రాజెక్టు లో నీళ్లు ఉన్నా విడవడం చాత కావడం లేదన్నారు. రైతుల మీద చిత్త శుద్ధి ఉంటే వెంటనే కాలువల నిర్మాణం కోసం దృష్టి పెట్టాలనికొరారు. దుబ్బాక ప్రజలు నిన్ను డిపాజిట్ కోల్పోయేలా చేసి చీత్కారం కొట్టినా బుద్ధి రావడంలేదన్నారు. నువ్వు సర్పంచ్ వా కనీసం ఎంపీటీసీ వా వార్డు మెంబర్ వా ఏ హొదాలో కొబ్బరికాయలు కొడుతున్నావో ప్రజలకు సమాధానం చెప్పాలనికోరారు. నిధులు మంజూరు చేస్తే ప్రత్యేకాధికారులు ఎమ్మెల్యే మంత్రులు ఉన్నారు వారు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారు. తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను రౌడీలు గుండాలు అంటావా? ఖబర్ధార్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సిగ్గులేకుండా ప్రోట్కోల్ ఉల్లంఘించి మాట్లాడుతున్నావ్. రెండు సార్లు ఎంపీగా నేడు ఎమ్మెల్యే గా ఘన విజయం సాధించిన కొత్త ప్రభాకర్ రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదనిహెచ్చరించ్చారు. నువ్వు ప్రోట్కోల్ ఉల్లంఘిస్తే బరా బరి అడ్డుకుంటాం. బరి తెగించి కొట్లాడుతాం. మరో ఉద్యమాన్ని నిర్మిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదగిరి సురేష్ పంజాల శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విధానం పై గ్రామ సభ నిర్వహించిన : పుర కమీషనర్ కె రమేష్ కుమార్



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలోని 1, 2, 3, 4, 5 వార్డుల్లో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డుల ఎంపికైన లబ్ధిదారుల వివరాల వివరాలను గ్రామసభలో వెల్లడించిన పుర కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్. దానితోపాటు వివిధ సంక్షేమ పథకాలకు ఎంపిక కాని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించిన పుర సిబ్బంది. ఈ కార్యక్రమంలో పురపాలిక వైస్ చైర్పర్సన్ అధికం సుగుణ వార్డు కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్ గోనెపల్లి దేవలక్ష్మి, పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ ఏఈ శ్రీకాంత్ సీనియర్ అకౌంటెంట్ అనిల్, పలువురు వార్డు ఆఫీసర్స్ పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్



గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా కు సంబంధించి జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ తేదీ 23 నుండి 24వ తేదీ వరకు జరుపబడును మెదక్ జిల్లా స్థాయి ఆటల పోటీలలో 15 ప్రభుత్వ మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల విద్యార్థులు సుమారుగా 1200 మంది హాజరవుతారని అన్నారు ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ కే పురుషోత్తం రెడ్డి మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎం సి రాజమౌళి ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు కళాశాల శాఖధిపతులు డాక్టర్ బిట్ల వేణు శ్రీ సారంగపాణి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రస్మా జిల్లా అధ్యక్షునిగా నరసింహా రెడ్డి




హుస్నాబాద్,మేజర్ న్యూస్ : ట్రస్మా జిల్లా అధ్యక్షునిగా నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా సత్తు మహిపాల్ రెడ్డి, కోశాధికారిగా శ్రీధర్ రెడ్డి ని మంగళ వారం రోజున స్థానిక సివి రామన్ పాఠశాలలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల పురం సుభాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన నారాయణ రెడ్డి, అది రెడ్డి ప్రకటించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఘనంగా సన్మానించారు.అనంతరం వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ట్రస్మా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు ఇచ్చారు.పదవులు బాధ్యతలను పెంచుతాయని అన్నారు.అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు.కరోనా నాటి నుండి ప్రైవేట్ పాఠశాలల పరిస్థితి దయనీయంగా మారిందని అవేదన వ్యక్తం చేశారు.సమస్యలకు స్పందించి సత్వరమే పరిష్కరి%శీ%చినపుడే నాయకునికి ఆదరణ పెరుగుతుందన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన సభ్యులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు,సంయుక్త కార్యదర్శి యాదగిరి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్,అంజయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించే దిశగా కృషి : మండల విద్యాధికారి కృష్ణా

గజ్వేల్ మేజర్ న్యూస్ : అహ్మదీపూర్ కాంప్లెక్స్ పరిధిలో ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమములో మండల విద్యాధికారి కృష్ణా పాల్గొని మాట్లాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించే దిశగా అందరం కలిసి కట్టుగా ఉండి కృషి చేద్దాం అన్నారు.. ప్రతిరోజు విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి గాను ఎఫ్ఆర్ఎస్ కార్యక్రమం క్రమంగా అమలు చేయాలని కోరారు. విద్యార్థులలో విద్య లక్ష్యాలను సాధించదానికి గాను ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా సమీక్షలు నిర్వహించి వాటి అమలుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులలో పఠన సామర్థ్యాలను సాధించడానికి వ్యూహాలను అనుసరించాలని తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అపార్ కార్డులు విద్యార్థి తల్లిదండ్రుల అనుమతితో ప్రతి ఒక్కరికి అపార్ కార్డు ఆవశ్యకతను తెలుపుతూ ప్రతి విద్యార్థికి కార్డు ఉండేలా చూడాలని సూచించారు. మధ్యాన భోజనం



సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైస్ నిల్వ ఉండే ప్రదేశం క్రిమి కీటకాలు చేరకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ టీచర్ హాఫిజ్, ఆర్పీలు రవీందర్, లింగం , మరియు టీచర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సమయం విలువ తెలవాలి : రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ చైర్మన్ చంటి




గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గం జగదేవూర్ మండలం తిగుల్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థినికి సైకిల్ పంపిణీ జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంటి పాల్గొని విద్యార్థులు సమయపాలన పాటించాలని సమయం విలువ తెలియాలి అని రేపు రేపు పెద్దపెద్ద ఐపీఎస్ ఐఏఎస్ గ్రూప్ వన్ ఆఫీసర్స్ ఎగ్జామ్స్ రాసే విధానంలో ఒక్క నిమిషం లేట్ అయిన ఎగ్జామ్స్ కి అనుమతి లేని పరిస్థితులు ఉన్నవి కాబట్టి ఇట్టి విషయాన్ని గ్రహించి ఇప్పటినుంచే సమయాన్ని పాటించి స్కూల్స్ కి ప్రేయర్ టైం కి వచ్చే విధంగా మీరు రెడీ కావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ప్రైమరీ లెవెల్ లో ప్రథమ స్థాయిలో ఉన్న విద్యార్థులకి మా రోటరీ క్లబ్ నుంచి మనీ పారితోషకం ఉంటుందని తెలియజేశారు దూరం నుంచి వచ్చే విద్యార్థులు నడుచుకుంటూ వచ్చే సమయంలో లేట్ అవుతుంది అని అదే సైకిల్ మీద వస్తే ఇక కొంచెం ముందు వస్తారు అనే ఉద్దేశంతో మా రోటరీ క్లబ్ నుంచి సైకిల్స్ ఇవ్వటం జరిగింది ఈ సైకిల్స్ వినియోగించుకొని మీ సమయాన్ని పాటించి విద్యాభివృద్ధిలో ముందంజలో ఉండాలని కోరారు. కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరు కూడా కింద కూర్చొని చదవకూడదు అందరూ బెంచెస్ మీదే కూర్చొని చదవాలి అనే ఉద్దేశంతో మేము ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలకి బెంచేసిని ఇస్తున్నామని ప్రతిభ పాట పాలనటువంటి విద్యార్థులని గుర్తించి ఉన్నత విద్యులకి రోటరీ క్లబ్ నుంచి సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు ఇటి కార్యక్రమంలో ట్రెజరర్ సాయి రెడ్డి మాట్లాడుతూ విద్య విద్యార్థులకి భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తుందని తొలి అడుగు ప్రాథమిక పాఠశాల అని ఇక్కడినుండే మీరు ఉన్నత శిఖరాలని అధిరోహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సత్తయ్య క్లబ్ సభ్యులు రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో తెలంగాణ సగర సంఘము 2025 క్యాలెండర్ ను మంగళవారం నాడు ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మెదక్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు సందిల సాయిలు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి వగ్గు శ్రీకాంత్ (చింటూ) సగర, అక్కన్నపేట గ్రామ అధ్యక్షులు వగ్గు కృష్ణసగర, గ్రామ సంఘం నాయకులు, సభ్యులు స్వామి సగర, శ్రీను సగర, నాగులు సగర, బాలరాజు సగర, పవన్ సగర, ప్రశాంత్ సగర, క్రాంతి సగర, సాయి సగర, వంశీ సగర తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కేజీ నుంచి పిజీ వరకు వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఆధార్ కార్డు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేటలో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్ చే ఏ పి ఏ ఏ ఆర్ జనరేషన్ పై అవగాహన కల్పించడం జరిగిందని మండల విద్యాధికారి సత్యనారాయణ గారు తెలియజేశారు. ఇప్పటివరకు మండలంలో 5110 విద్యార్థులకు గాను 1337 మంది విద్యార్థులకు చేయడం జరిగిందని మిగతా విద్యార్థులకు కూడా అపార్ జనరేట్ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి గారు తెలియజేశారు. ఇందుకోసం తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆధార్ కార్డులు విద్యార్థుల వివరాలు తప్పుగా ఉన్నట్లయితే ఆధార్ సెంటర్ కి వెళ్లి తప్పులు సవరించుకోవాలని సూచించారు, ప్రస్తుతం విద్య శాఖ తరపున ఆధార్ సెంటర్ ని ప్రాథమిక పాఠశాల చిన్న ఘనపూర్ లో ఉందని ఈ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఏ పి ఏ ఏ ఆర్ అనేది ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీని సూచిస్తుంది , ఇది భారతదేశంలోని విద్యార్థులందరి కోసం రూపొందించబడిన ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ. 2020 కొత్త జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన 'వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడి' కార్యక్రమం. ఇది విద్యార్థులకు జీవితకాల గుర్తింపు వ్యవస్థ. ఇది ప్రీ-ప్రైమరీ విద్య నుండి ఉన్నత చదువుల వరకు అకడమిక్ పురోగతిని ట్రాకింగ్ చేయడానికి ఉపయోగపదుతుంది. ప్రతి విద్యార్థి విద్యా క్రెడిట్లు మరియు సర్టిఫికెట్లను సురక్షితంగా నిల్వ చేసే డిజిటల్ రిపోజిటరీ అయిన అకడమిక్ బ్యాంక్ క్రెడిట్ (ఏ బీ సీ)కి అనుసంధానించబడిన ప్రత్యేకమైన ఏ పి ఏ ఏ ఆర్ ఐ డి ని అందుకుంటారు. ఏ పిఏఏరఆర్ ఐడి- స్కోర్ కార్డ్, మార్క్షీట్లు, గ్రేడ్షీట్, డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు & సహ-పాఠ్యాంశ సాఫల్యాలతో సహా విద్యార్థులు వారి అన్ని విద్యాపరమైన క్రెడిట్లను డిజిటల్గా నిల్వ చేయడానికి, నిర్వహించడానికి మరియు యాక్సెస్ చేయడానికి ప్రత్యేకమైన 12-అంకెల కోడ్ సహాయం చేస్తుంది. ఈ ఐ డి విద్య పర్యావరణ వ్యవస్థలో విద్యార్థికి శాశ్వత డిజిటల్ గుర్తింపుగా పనిచేస్తుంది.భౌతిక రికార్డులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ముఖ్య లక్షణాలు మరియు కార్యాచరణ ప్రతి విద్యార్థికి ప్రత్యేక ఐడి: ప్రతి విద్యార్థి ఎడ్యుకేషనల్ క్రెడిట్లు మరియు సర్టిఫికేట్లను నిల్వ చేయడానికి మరియు నిర్వహించడానికి ప్రత్యేకమైన ఏ పి ఏ ఏ ఆర్ ని అందుకుంటారు.

- అకడమిక్ క్రెడిట్ బదిలీ: విద్యార్థులు పాఠశాలలను బదిలీ చేసినప్పుడు, భౌతిక బదిలీ సర్టిఫికేట్లు లేదా డాక్యుమెంటేషన్ అవసరాన్ని తొలగిస్తూ ఏ పి ఏ ఏ ఆర్ మాత్రం లో నిల్వ చేయబడిన డేటా సంస్థల మధ్య సజావుగా మారవచ్చు.
- స్వచ్ఛంద ఆధార్ అనుసంధానం: విద్యార్థులు తమ సమాచారాన్ని ఆధార్ని ఉపయోగించి ధృవీకరించడానికి ఎంచుకోవచ్చు, ఇది కేవలం ప్రమాణీకరణ కోసం మాత్రమే ఉపయోగించబడుతుంది. మైనర్ల కోసం, ఆధార్ ఆధారిత ధృవీకరణ కోసం తల్లిదండ్రుల సమ్మతి అవసరం.

## సీఎం సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం

### ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాజమైన కృష్ణ యాదవ్



మర్కుక్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి పథకం రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆర్థిక భరోసా కనిపిస్తుందని మర్కుక్ మండల ఎంపీటీసీల ఫోరం మాజీఅధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు.మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన ఎండి మౌలానా కు మంగళవారం 19500/- రూపాయలు, సాకలి రాములమ్మకు 20000 వేల రూపాయల చెక్కులు సీఎం సహాయనిధి నుండి మంజూరు కావడంతో మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి పథకం వరంల మారిందని ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లలో పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టిన పేద ప్రజలు ఈ పథకాన్ని సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు చంద్రం తదితరులు ఉన్నారు.

## కడవేరుగులో ఆరోగ్య ఉప కేంద్రం స్థలం కోసం వినతి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం కోసం స్థలం కేటాయించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి గారికి భారతీయ జనతా పార్టీ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మన గ్రామంలో ఆరోగ్యశాఖకు సరైన భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్న కారణంగా పోరాటం చేసి సాంక్షన్ చెప్పించుకున్నప్పటికీ గ్రామ నాయకుల మరియు అధికారుల నిర్లక్ష్యం తోటి ఇప్పటివరకు స్థలం కేటాయించడం జరగలేదు స్థలం కేటాయిస్తే భవనం నిర్మాణం పూర్తయ్యేది కానీ అది జరగలేదు ఇప్పటికైనా స్థలాన్ని కేటాయించి ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చల్ల బాల్ రెడ్డి బయ్యారపు యాదగిరి గౌడ్ జాలిగామ రమేష్ మడికొండ శ్రీనివాసరావు కాసుల మల్లేశం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బాలు జొన్నల ఆర్థిక సహాయం

రామాయంపేట మేజర్ న్యూస్ : అనారోగ్యంతో మృతి చెందిన పేర్కర్ వినయ్ కుటుంబానికి బాలు జొన్నల ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల ముగిసిన రామయంపేట ప్రీమియర్ లీగ్ (ఆర్పీల్) పోటీలకు ప్రధాన స్పాన్సర్ గా ఉన్న బాలు జొన్నల, బహుమతుల ప్రధానోత్సవం సందర్భంగా, ఆర్పిఎల్ లో ఆడిన ఆటగాళ్ల కుటుంబాలకు, అవసరం మేరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రామయంపేట ప్రీమియర్ లీగ్ లో ఆడిన స్టార్ బౌలర్ పేర్కర్ రాజేష్ సోదరుడైన వినయ్ ఆరోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బాలు జొన్నల మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. తన వంతుగా వారికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎల్ నిర్వహకులు ఉమా మహేష్, బసన్నపల్లి మల్లేశం, వెన్నెల కిరణ్ తో పాటు ప్రసాద్, పేటీఎం వెంకట్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడానికే గ్రామ సభలు

✦ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ ✦ ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావద్దు

✦ జిల్లాలో ముమ్మరంగా మున్సిపాలిటీలో వార్డు సభలు, గ్రామసభలు నిర్వహణ , కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ వార్డు సభలు, హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ తాండ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం క్షేత్రస్థాయి గ్రామ సభలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ వార్డు సభలు, హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ తాండ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం

ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 162 గ్రామ పంచాయతీలు,ప్రజా పాలన గ్రామసభ, 21 వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు 16వ తేది నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి విచారణ తదుపరి లబ్ధిదారుల ఎంపికకు 21వ తేదీ నుండి 24వ తేది వరకు గ్రామ పంచాయతి, మున్సిపల్ వార్డుల ల్లో గ్రామ-సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాభితా గ్రామస్థులు సమక్షంలో చదివిన తదుపరి ప్రజల నుండి అబ్యంత రాలను తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని, ఇంకనూ ఎవరైనా ఉంటే దరకాస్తు చేయాలని సూచించారు. పంట సాగవుతున్న ప్రతి ఎకరాకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రెండు విడతలుగా ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు వేయి రూపాయలు మంజూరు చేయుటకు తయారు చేసిన జాభితా గ్రామ-సభల్లో పెట్టడం జరిగిందని అర్హులైన వారి పేర్లు లేకపోతే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ పథకానికి ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకం పనులు చేసిన కుటుంబాలను అర్హులుగా తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని, పేరు రాని అర్హులు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని, అందుబాటులో లేనివారు ఎంపిడిఓ కార్యాలయాల్లోని ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేయొచ్చునని స్పష్టం చేశారు. నాలుగు పథకాలకు అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో ప్రజల సమక్షంలో చదవడం జరిగిందని



ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో గ్రామసభ జాబితాకు ఆమోదం తెలిపినట్లు ఆయన తెలిపారు. ఇట్టి పథకాలకు పేర్లు రానివారు, ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని అర్హులైన వారుంటే వారి నుండి దరఖాస్తు తీసుకోవాలని అట్టి వివరాలు రిజిస్టర్ లో నమోదు లు చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు నిరంతర. ప్రక్రియ అని అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వచ్చిన దరకాస్తులు సమగ్రంగా పరిశీలించి విచారణ నిర్వహిస్తామని తదుపరి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావొద్దని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను స్వయంగా జాభితాపై అభ్యంతరాలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ఎంపిడిఓ చదువి పినిపించారు. ఈ గ్రామసభలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి ..

**-గ్రామ సభలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ -అర్హులందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచన..**

**-బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

బెజ్జంకి,సూర్యన్యూస్: పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మెజారిటీ ప్రజలు నమ్మలేకనే..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని..ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై నిర్వహించిన గ్రామ సభకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రంలోని రూ.కోటి 20 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేసిందన్నారు.వివిధ కారణాల వల్ల రుణమాఫీ వర్తించని మరికొందరి రైతులకు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని.రైతులేవ్వరూ అందోళన చెందవద్దని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పారదర్శకంగా కృషి చేస్తోందని అర్హులందరూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీకి దరఖాస్తులు చేసుకోవాలన్నారు.అనంతరం గ్రామంలోని పలువురి బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి తదితరులు




పాల్గొన్నారు. అర్హులందరికీ పథకాలందించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బీఆర్ఎస్ శ్రేణులు వినతిపత్రమందజేశారు.పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ చేయకుండా చేశామని ప్రభుత్వం మోసపూరిత ప్రకటనలు చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు గ్రామ సభలో ఆరోపించారు.దీంతో గ్రామ సభ రసభసాగా మారింది.బీఆర్ఎస్ శ్రేణులు వ్యవహరించిన తీరుపై ఎమ్మెల్యే అగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలేవ్వరూ అందోళన చెందవద్దని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

# గ్రామ శాఖ అధ్యక్షుడికి ఎమ్మెల్యే పరామర్శ

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖాధ్యక్షుడు బోనాల ఐలయ్య ఇటీవల అనారోగ్యానికి గురవ్వగా విషయం తెలుసుకున్న మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ఐలయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని.మనోధైర్యాన్ని నింపారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కీ రత్నాకర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవ రెడ్డి నివాసంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డికి శాలువా కప్పి సన్మానించిన నాయి బ్రాహ్మణ సోదరులు ఈ కార్యక్రమంలో వారి వెంట శంకరయ్య స్వామి మరియు రవికుమార్, సాయిలు, గణపతి, నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు, నరేందర్ సంజీవ్, సుభాష్ రాములు లక్ష్మణ్, అంజయ్య, రాజు, సాయిలు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషన్ కలిసిన కార్పొరేటర్ పుష్పా నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో ఉన్న జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో జిహెచ్ఎంసి కమీషనర్ ఎలంబర్తి మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రపురం డివిజన్ లో ఉన్న సీసీ రోడ్ లు,పలు ప్రధాన సమస్యలు గురించి చేర్చించి,డివిషన్లో ఒకసారి పర్యటించి సమస్యలను పరిశీలించాలి అని రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సమీక్షా కార్యక్రమం నిర్వహించి వినతపత్రం ఇవ్వడం జరిగింది.కమీషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే అధికారులతో కలిసి పర్యటిస్తా అని కార్పొరేటర్ గారికి హామీ ఇవ్వడం జరిగింది.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు : మెదక్ ఆర్ డి ఓ రమాదేవి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : అర్హులైన వారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆరేపల్లి. బూరుగుపల్లి.. జముల నాయక్ తండ.. బద్దారం గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించారు.. ఆరేపల్లి లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నూతన రేషన్ కార్డులు.. రైతు భరోసా.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.. ఇందిరమ్మ గృహాలు తదితర పథకాలకు సంబంధించి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్.. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. వ్యవసాయ అధికారి నాగం కృష్ణ.. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్.. ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధియే లక్ష్యంగా పని చేద్దాం..

-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
-నూతన పీఏసీఎస్ కార్యాలయం ప్రారంభించిన కేంద్ర మంత్రి,ఎమ్మెల్యే
-పీఏసీఎస్ బలోపేతానికి తోడ్పడాలని విజ్ఞప్తి
-మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు అందించాలని ప్రభుత్వానికి సూచన



బెజ్జంకి,సూర్యన్యూస్: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి అభివృద్ధియే లక్ష్యంగా పార్టీలకతీతంగా పని చేద్దామని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,అయా పార్టీల ప్రజాప్రతినిధులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు.మంగళవారం మండల కేంద్రంలో రూ.3 కోట్ల నాబార్డు నిధులతో పూర్తయిన పీఏసీఎస్ భవనాన్ని కేంద్ర మంత్రి బండి



సంజయ్..ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,ఎమ్మెల్సీ బాను ప్రసాద్ రావు,డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ,పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావుతో కలిసి ప్రారంభించారు.అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఏసీ పంక్షన్ హాల్ ప్రారంభించి మాట్లాడారు.తెలంగాణలో 30 లక్షల మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా రూ.6 వేలు కిసాన్ సమ్మాన్ నిధులు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయంగా జమ చేస్తోందని.. యూరియా కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ఎరువులపై సుమారు రూ.30 వేల కోట్ల సబ్సిడీని



తెలంగాణ రైతులకు అందించి.రామగుండంలో యూరియా పరిశ్రమ ఏర్పాటు చేసి ఎరువుల కొరతలేకుండా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనన్నారు.యూరియా బస్తాలు మోసే పనిలేకుండా నానో యూరియా ప్యాకేట్లను అందిస్తోందన్నారు.గత ప్రభుత్వంలో సర్పంచులు గ్రామాల అబివృద్ధికి శాయశక్తుల కృషి చేశారని.అభివృద్ధి పనుల బిల్లులను ప్రభుత్వం వెంటనే అందించాలని సూచించారు.అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్,ఎమ్మెల్యే కవ్వంపల్లి,ఎమ్మెల్సీ బాను ప్రసాద్ రావు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవిశెట్టీ శ్రీనివాస రావును పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు,డైరెక్టర్లు శాలువ కప్పి సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. పీఏసీఎస్,డీసీసీబీ సిబ్బంది,అయా గ్రామాల రైతులు,నాయకులు హాజరయ్యారు.

# రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

- కంది మండలం , చెరియాల గ్రామసభకు హాజరైన కలెక్టర్ - సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు - గ్రామసభ లకు రాని వారు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లో అక్రమాలు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందేలా గ్రామ-సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కంది మండలం, చెరియాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గ్రామాలలో



రెవిన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు , పంచాయతీ రాజ్ అధికారులతో సంయుక్త సర్వే బృందాలను ఏర్పాటు చేసి సర్వేచేసాము .సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా క్రింద 12 వేలు ప్రతి ఏటా పెట్టుబడి సాయం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో సాగుకు యోగ్యం కానీ వ్యవసాయ భూముల వివరాలు జాబితా గ్రామసభలు తెలియజేయడం జరుగుతుందనితెలిపారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఉపాధి హామీ పథకంలో 23 -2024 సంవత్సరంలో 20 రోజులు పనిచేసిన కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఎంపిక చేయనునట్లు కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డుల కోసం గ్రామంలో వచ్చిన దరఖాస్తులు నమోదుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . ఇందిరమ్మ ఇండ్లు ఆహారభద్రతా కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం సాగుతుందన్నారు. గ్రామసభలో లో దరఖాస్తు చేసుకొని వారు మున్సిపల్ కేంద్రాలు ,మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రారంభమైనప్పటినుండి ఈ



కేంద్రాలు నడుస్తూనే వున్నాయనితెలిపారు . ప్రజాపాలన కేంద్రాలు నిరంతరం పనిచేస్తాయని అన్నారు . ఎటువంటి అపోహలు పడకుండా ప్రజలు గ్రామ-సభలు,వార్డు సభలు ,ప్రజాపాలన కేంద్రాలను వినియోగించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం కోసం గత 15 రోజులుగా అధికారులు బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరిపినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిగిన పరిశీలన ప్రకారం జాబితాలు రూపొందించి గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు జేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ క్రాంతి వల్లూరు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి , స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు

## అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవ రెడ్డి నివాసంలో మంగళవారం కంగ్టీ మండల పరిధిలోని తుర్కవాడగామా గ్రామనికి చెందిన బండప్ప సీఎం సహాయ నిధి చెక్కు 60,000 రూ మరియు నారాయణఖేడ్ మండల్ పరిధిలోని పిప్రి గ్రామానికి చెందిన పి.రాములు సీఎం సహాయ నిధి చెక్కును 60,000 లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచులు యాదవ్ రెడ్డి బ్రహ్మానందరెడ్డి నాయకులు నర్సింలు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో ఉన్న మినిస్టర్స్ క్వాటర్స్ లో ఉన్న హైదరాబాద్ ఇంచార్జి,బిసి,ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రపురం డివిజన్ అభివృద్ధి గురించి వినతపత్రం ఇచ్చిన రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించే విదంగా చూస్తా అని హామీ ఇచ్చిన పొన్నం ప్రభాకర్ .

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## - మెదక్ ఆర్డీఓ రమాదేవి



రేగోడు మేజర్ న్యూస్ : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఆర్డిఓ రమాదేవి కోరారు. మండలంలోని మర్పల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభకు హాజరై ప్రజలతో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని, అర్హులుగా ఉండి గ్రామ సభల్లో పేర్లు రాని లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తులు చేసుకుంటే విచారణ జరిపి పథకాలు మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా కొండాపూర్, చౌదర్పల్లి, కొత్వాల్ పల్లి, వెంకటాపూర్, పెద్ద తండా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు.కార్యక్రమంలో ఎంపీడీవో సీతారావమ్మ, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబర్ రావు, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గాండ్ల నర్సింలు, నాగిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ భద్ర రెడ్డి, తహసిల్దార్ నరేష్, ఏవో జావిద్,ఆర్ఐ ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం
22 జనవరి 2025

# యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానందుడు : సిద్దు రెడ్డి

కొండపాక మేజర్ న్యూస్: యువతరానికి స్ఫూర్తి ప్రదాత మార్గదర్శకుడు స్వామి వివేకానంద అని సామాజిక సేవా కార్యకర్త సిద్దు రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతన్ జూనియర్ కళాశాలలో వివేకానంద జయంత్ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కాలేజ్ చైర్పర్సన్ పూర్ణిమ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిద్ది రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రతి యువకులు వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారికి సూచించారు వివేకానంద స్వామి చేసిన ఎన్నో కార్యక్రమాలు నేటి సమాజానికి దిక్సూచిగా నిలిచారని పేర్కొన్నారు యువత సమాజంలో అనేకమైనటువంటి మాదకద్రవ్యాలకు డ్రగ్స్ ఇతర చెడు వ్యవసాయాలకు అలవాటు పడి వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు యువత మన మీపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు తోడుగా నీడగా నిలవాలని వారికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు రోటరీ క్లబ్ తెలంగాణ జేఎస్టీ కార్యదర్శి వైద్యనాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే యువత కృషి ఎంతో అవసరమని వారు ప్రధాన పాత్ర పోషించాలని అప్పుడే విద్యా వైద్యం ప్రభుత్వ పథకాల మీద అవగాహన కల్పించడానికి ప్రభుత్వాలకు యు-ంవత సహకరించాలని తెలియజేశారు చదువుకునే వయసులో చదువుపై శ్రద్ధ



పెట్టి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు ఫోన్ ల ద్వారా ఎక్కువ సమయాన్ని వృథా చేస్తున్నారని ఫోన్లపై పెట్టిన సమయాన్ని చదువుపై పెట్టి బంగారు భవిష్యత్తును సంపాదించుకోవాలని సూచించారు అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొని ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో శాసనసభ సినిమా హీరో ఇంద్రసేన డైస్ ఫిలిం డైరెక్టర్ హర్ష శ్రీణిత యువ కేంద్ర కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి కిరణ్ సునయన అనురాధ నరసింహారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాలపట్ల జాగ్రత్త గా ఉండాలి



కోల్చారంమేజర్ న్యూస్: మంగళవారం మెదక్ జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా పోలీస్ ప్రజలకు మార్కెటింగ్ మోసల గురించి ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ "విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. ఒక్క ముఖ్య విషయం గుర్తుంచుకోండి, ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని అని అన్నారు. మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు.కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్ బుక్ , వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, %ఓఓ.ఎఎవతీ-ఎతీఊఎవ.స్త్రశీజ.ఈఅ% ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యగలరు. ఆలస్యం విషం, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడులను మనసా వాచా కర్మణా నమ్మండి" అని మెదక్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డిఎస్పీ, సుభాష్ చంద్ర బోస్ తెలిపారు.

# పల్లె పోరుకు అంతా సిద్ధం
## నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా పోటీకి రెడీ
## అంటున్న ఆశావహులు..!!

గజ్వేల్ మేజర్ న్యూస్ : పోలింగ్ బూత్ల నుంచి నోడల్ ఆఫీసర్ల వరకు నియామకం.రిజర్వేషన్ల కోసం ఎదురుచూపులు సంగారెడ్డి/మెదక్/సిద్దిపేట : ఉమ్మడి మెదక్ జిల్లాలో పంచాయతీ పోరుకు అధికార యంత్రాంగం అంతా సిద్ధం చేసింది. ప్రస్తుతం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో పల్లె పోరు సందడి కనిపిస్తోంది.

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు జిల్లాకు 12 మంది చొప్పున మూడు జిల్లాలకు 36 మంది నోడల్ అధికారుల నియామకాలు పూర్తయ్యాయి. ఫిబ్రవరి రెండో వారంలోగా రిజర్వేషన్లపై ప్రకటన వెలువడుతుందన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామంటూ ఆశావహులు ఓటర్లను ఆకర్షించే పనిలో బిజీగా ఉన్నారు. ఇప్పటి నుంచే అక్కడక్కడ తాయిలాలు పంపిణీ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,648 గ్రామ పంచాయతీలు, 14,340 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఓటర్లు 22,78,129 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 11,50,987 మంది, మహిళలు 12,15,813 మంది ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగనుండగా మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణను పూర్తి చేయనున్నారు.

సంగారెడ్డి జిల్లాలో....సంగారెడ్డి జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లు, 26 మండలాల పరిధిలో మొత్తం 658 గ్రామ పంచాయతీలు, 5,718 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 8,51,420 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 4,23,62 మంది, మహిళ ఓటర్లు 4,27,739 మంది, ఇతరులు 52 మంది ఓటర్లు ఉన్నారు. వీరందరికీ మొత్తం 5,732 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇదిలా ఉంటే రిజర్వేషన్ల ప్రక్రియ, నోటిఫికేషన్ విడుదల కాకముందే కొందరు ఆశావాహులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. సంక్రాంతి సందర్భంగా కొన్ని గ్రామాల్లో ఓటర్లను ఆకర్షించేందుకు ఇంటింటికి మటన్, పతంగులు పంపిణీ చేశారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న ఫంక్షన్లకు అటెండ్ అవుతూ దగ్గరుండి పనులు చక్కబెడుతున్నారు. గ్రామాల్లో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు హాజరై తోచినంత సాయం చేస్తున్నారు. యువతను





ఆకర్షించేందుకు స్పోర్ట్స్ కిట్స్ సరఫరా చేస్తూ ట్రోఫీలు కండక్ట్ చేస్తున్రు. పార్టీలకనుగుణంగా మద్దతు ఇవ్వాలని ముఖ్య నేతల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

మెదక్ జిల్లాలో....మెదక్ జిల్లాలోని 21 మండలాల పరిధిలో మొత్తం 493 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటి పరిధిలో 4,232 వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 5,19,009 మంది ఉండగా వారిలో పురుషులు 2,49,925 మంది, మహిళలు 2,89,074 మంది, ట్రాన్స్ జెండర్లు 9 మంది ఉన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం జిల్లా వ్యాప్తంగా 4,210 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు జరుగనుండగా మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకుగాను 2,430 బ్యాలెట్ బాక్సులను అందుబాటులో ఉంచారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియ మొదలు పెట్టారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జీపీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా 12 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు.

సిద్దిపేట జిల్లాలో.... జిల్లాలోని 507 గ్రామ పంచాయతీల్లోని 4390 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని 26 మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీల్లోని వార్డుల వారీగా ఓటర్ల లిస్టును విడుదల చేశారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మాణంతో ముంపునకు గురైన 8, సిద్దిపేట రూరల్ మండలంలోని 15 గ్రామాలకు చెందిన ఓటరు జాబితాలను ఇప్పటికీ విడుదల చేయలేదు.

మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను గజ్వేల్ మున్సిపాలిటీలో విలీనం చేయడం కోసం ఓటరు జాబితాలను నిలిపి వేయగా, సిద్దిపేట రూరల్ మండల గ్రామ పంచాయతీల ఓట్లు జాబితాల వెల్లడిలో సాంకేతిక సమస్య ఏర్పడడంతో పెండింగ్ లో పెట్టారు. సిద్దిపేట రూరల్ మండలం బదులుగా నారాయణ రావు పేట పేరును ఆన్ లైన్ లో చూపిస్తుండడంతో 15 గ్రామ పంచాయతీల జాబితా కనిపించడంలేదు. సిద్దిపేట జిల్లాలో ప్రస్తుతం 9.77 లక్షల ఓటర్లుండగా వీరిలో 4.78 మంది పురుషులు, 4.99 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

# అర్హులకే సంక్షేమ ఫలాలు : మర్కుక్ తహసీల్దార్ ఆరిఫా





మర్కుక్ మేజర్ న్యూస్: అవకతవకలకు తావు లేకుండా నిజమైన పేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ గ్రామసభలను ఏర్పాటు చేసిందని తహసీల్దార్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ఇప్పల గూడెం అంగడికిష్టాపూర్ వరదరాజపూర్ కాశిరెడ్డిపల్లి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆరిఫా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ గ్రామసభలలో నిరుపేదలను గుర్తించి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం మరియు భూమిలేని నిరుపదలకు ఇంద్ర ఆత్మీయ భరోసా అలాగే రేషన్ కార్డు నమోదు ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా నేరుగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఉద్దేశంతోనే ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నారన్నారు ఈ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు మండల వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మీ రాములు గౌడ్, ప్రసన్న సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, ధర్మారెడ్డి,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి
## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య సూచించారు అందులో భాగంగా మండలంలోని అల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 24 వరకు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సభలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాయికోడ్ మండల కేంద్రంలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పకడ్బందీగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తాహసిల్దార్ విజయ్ కుమార్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డు సమస్యలు పరిష్కరణ





కొల్చారం మేజర్ న్యూస్: తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు కోసం ప్రభుత్వం ఓ జాబితాను రూపొందించింది. ఇదివరకుచాలా రోజులుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డు సంబంధించిన ప్రాబ్లమ్స్ కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డులో తమ ఫ్యామిలీ మెంబర్స్ ని ఆడ్ చేసుకోవాలని తెలిపారు అయితే ఆ లిస్టులో తమ పేర్లు లేవని అర్హులైన చాలా మంది ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో సర్కార్ కీలక అప్డేట్ ఇచ్చింది. నేటి నుంచి ఈనెల 24 వరకు జరిగే ప్రతి గ్రామసభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. గ్రామసభల్లో అప్లికేషన్లు పరిశీలించి అర్హులైతే రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అధికారులు వెల్లడించారు ఈ సమయాన్ని వినియోగించుకోగలరు.

# కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులకే ప్రభుత్వ పథకాల

## : నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ మేజర్ న్యూస్ : అర్హులైన పేద ప్రజలను విస్మరించి కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కోసమేనా సంక్షేమ ఫలాలు తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు ఇవ్వాల్సిన రేషన్ కార్డులు కానీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కానీ, ఇందిరమ్మ ఇండ్లు కానీ రైతు రుణమాఫీ కానీ, అర్హులైన పేదల ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు ఈరోజు ప్రారంభమైన గ్రామసభలు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసమే ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు అసలైన నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా సబండ వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉండాలే కాని అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలే కానీ పక్షపాత ధోరణితో అధికార బలంతో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకుల కోసమేనా అని ప్రశ్నించారు . భూమిలేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎకరానికి 12,000 అందించాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు . అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని , కాంగ్రెస్ పార్టీ నాయకుల వత్తిడికి తలోగ్గి కాంగ్రెస్ పార్టీ కను సన్నుల్లో మేరకు అవినీతికి అడ్రస్ గా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల వత్తిడి మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంక్షేమ ఫలాలను పంచుకునే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. పేదలకుందవలసిన సంక్షేమ పథకాలు ఇవ్వకుండా అధికారులు ఏమాత్రం ప్రజలకు అందించవలసిన సంక్షేమ పథకాలలో నిర్లక్ష్యం చేసిన కేవలం కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన జాబితాలో ఉన్న వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కానీ రేషన్ కార్డులు కానీ ఇందిరమ్మ ఇండ్లు కానీ ఇచ్చినట్లయితే అధికారులు రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని వంటేరు ప్రతాపరెడ్డి అధికారులను హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తే గ్రామసభలు రసాభాసగా జరిగాయన్నారు కొన్ని గ్రామాలలో గ్రామసభలు విఫలమైనయి అన్నారు,గ్రామాలలోని ప్రజలు గ్రామసభలు అడ్డుకున్నారని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులను అధికారులను నిలబెట్టి నిలదీశారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ గ్రామసభల ద్వారా మరొక్కసారి స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లను దండుకోవడం కోసం కొత్త పంతాలో భాగంగా రేషన్ కార్డుల కోసం కొత్త అప్లికేషన్లు . ఇందిరమ్మ ఇండ్ల కోసం అప్లికేషన్ తీసుకోవడం కానీ ఓట్లను దండుకోవడానికి ఇదొక కొత్త రకమైన మోసమని అన్నారు ప్రజలు వీటిని నమ్మవద్దన్నారు



కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజలు మోసం చేయడానికి సిద్ధంగా ఉందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ ఫలాలు అందిస్తే దానికి పూర్తి బాధ్యత అధికారుల వహించాలన్నారు పేదలకు ఇవ్వాల్సిన సంక్షేమ పాలాలలో ఏమాత్రం రవ్వంత నష్టం జరిగిన చట్టపరంగా అధికారులపై కొట్లాడుతామని చర్యలు తీసుకుంటామని ఏ ఒక్క అధికారిని కూడా వదిలిపెట్టమని వంటేరు ప్రతాప్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. అసలైన పేదలను గుర్తించి సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి ఇవ్వవలసిన బాధ్యత అధికారులపై ఉందని వంటేరు ప్రతాపరెడ్డి హితవ్ పలికారు.

# సంక్షేమ పథకాలకై గ్రామ సభల్లో దరఖాస్తులు ఇవ్వండి

## - 85 కోట్లతో హస్నాబాద్ మీదుగా డబుల్ రోడ్ : జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అన్ని విధాల సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు. మంగళవారం నాడు మండలంలోని హస్నాబాద్, ఔరంగానగర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఎంపిడిఓ ఎంఏ షరీఫ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంజయ్య మాట్లాడుతూ ఈరోజు ప్రారంభమైన గ్రామసభలు 24 వరకు నాలుగు రోజుల పాటు అన్ని గ్రామాలలో జరుగు తాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు గ్రామసభల ద్వారా పార్టీలకతీతంగా అర్హులందరికీ అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 26 నుండి ఈ నాలుగు రకాల పథకాలు అర్హులందరికీ అందజేయున్నట్లు ఆయన చెప్పారు 10 సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో అందరికీ సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు చెప్పారు. గ్రామ సభలలో అర్హత గల వారు ఉండి లిస్టుల పేరు రానట్లయితే వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా అనర్హులకు పేర్లు ఉంటే జాబితా నుంచి తొలగించి అర్హులకే ఎంపిక చేయాలని ఆయన సూచించారు. హస్నాబాద్ మీదుగా 85 కోట్ల రూపాయలతో బుదేరా నుండి రాయికోడ్ మండలం మాదాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులు మంజూరు చేశారని చెప్పారు. సింగతం నుండి కోడూర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి 30 కోట్ల రూపాయలతో మంత్రి దామోదర్ ప్రాతిపాదనలు సిద్ధం చేయించారని తెలిపారు. అనంతరం అర్హుల లిస్టును



అధికారులు చదివి వినిపించారు. పలు గ్రామాలను కూడా అధికారులు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏవో సారిక , ఏ ఈ ఓ కల్పన, ఏపీవో రమేష్, రిటైర్డ్ వార్డెన్ అంజయ్య,పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, సీనియర్ నాయకులు ఎండి రఫీక్, మాజీ ఎంపీటీసీ జీ విట్టల్, మహంకాళి, తాజా మాజీ సర్పంచులు హనుమంతు, నాగార్జున, మాజీ సర్పంచ్ ఆలీముద్దీన్, హస్నాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై మోహన్,నాయకులు మొదల్ల విటల్, సుభాష్, యాదవ్, ఆనంద్, వీరేందర్ పాటిల్, దండు అంజన్న, పెద్ద గొల్ల విట్టల్, పాండు, ఆంజనేయులు నవీన్, పల్లి శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం

## దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాకఆర్సీ/ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎన్ అర్ ఈ జి ఎస్ ద్వారా సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు గాను చిట్టాపూర్ గ్రామంలో 12 లక్షల రూపాయలు బేగంపేట గ్రామంలో ఐదు లక్షల రూపాయలు వీరారెడ్డి పల్లి గ్రామంలో బండ మల్లన్న దేవాలయం వద్ద 20 లక్షలు రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధిపరిచే



బాధ్యత తాను తీసుకుంటానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మాన్ నగర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం



రామచంద్రపురం మేజర్ న్యూస్: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి ఉస్మాన్ నగర్ గ్రామంలో ప్రజా పాలన వార్డు కార్యక్రమానికి, మున్సిపల్ కమిషనర్ మరియు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి పర్స శ్యామ్ రావు ఆధ్వర్యంలో ప్రజా పాలన వార్డు కార్యక్రమము పెద్ద ఎత్తున జరిగింది, ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు అంబిక, కౌన్సిలర్ చిట్టి, ఉమేష్ మరియు ఎమ్మార్వో ,ఆర్ఐ, హెల్త్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు నాయకులు గాండ్లా శ్రీనివాస్, ఉమేష్, రవీందర్ రెడ్డి, వినోద్ కుమార్, కావాలి రాములు, తలారి విష్ణు, పర్స రాములు, పాల్గొన్నారు. గతంలో రేషన్ కార్డులు రానివారు పెద్ద ఎత్తున అప్లై చేసుకున్నారు, అర్హులైన రైతులకు రైతుబంధు లభించిందని, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వము 6 గ్యారంటీలను అమలు చేస్తుందని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డులను అప్లై చేసుకోవాలని పర్స శ్యామ్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వెంకటేశం అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్పీలు గోపి, రాధాకిషన్, వెంకటేశంలు ఎఫ్ఎల్ఎన్ బోధన విధానంపై అనుసరించాల్సిన విష యాలపై శిక్షణతో పాటు విద్యార్థుల ప్రగతిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు విఠల్. విజయ్కుమార్, ఎమ్మార్సీ సిబ్బంది సంపత్రెడ్డి, సంగమేశ్వర్ తదితరులున్నారు.

# పంచాయితీ సిబ్బందికి దుస్తులు అందజేత



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూర్గుపల్లిలో గ్రామపంచాయితీ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు దుస్తులు. ఇతర సామాగ్రిని ప్రజా ప్రతినిధులు, అధికారులు అందజేశారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వారికి సామాగ్రీని అందించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వారు సూచించారు. కార్యక్రమంలో నాయకులు జనార్ధన్, పెరుమాండ్లగౌడ్, సత్యనారాయణరావు, ఏఈ రమేష్, ఏఎస్ఐ సునీత, గ్రామకార్యదర్శి పాషా తదితరులున్నారు.

# 190 సర్వే నెంబర్ లో రెండెకరాల అసైన్డ్ భూమి ఎలా పట్టా ?

● రెవెన్యూ కార్యాలయంలో పూర్తి రికార్డులు ఉన్నాయా లేవా? ● ఆర్ టి ఐ ద్వారా రికార్డు అడిగితే అధికారులు ఎందుకు ఇవ్వడం లేదు?



//TRANSLATION FROM MARATHI MODI TO ENGLISH//

Jamabandi Kadil Register form No.64

VILLAGE: MANSANPALLY

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 184 | | Sarkari | 9-11 | | Kachiri Pedda Ramulu | 9-11 | 19 | | |
| 185 | | Sarkari | 16-18 | | Kummari Veera | 16-18 | 16 | | |
| 186 | | Sarkari | 13-26 | | Kachiri Pedda Ramulu | 13-26 | 20 | | |
| 187 | | Sarkari | 6-34 | | Narayya S/o. Nagayya | 6-34 | 7 | | |
| 188 | | Sarkari | 11-28 | | Kummari Yallga | 11-28 | 19 | | |
| 189 | | Sarkari | 48-12 | 48-12 | Porambok Kanchya | | | | |
| 190 | | Sarkari | | | Mal Reddy | 9-15 97-5 | 3-8 145 | | |

//TRANSLATION FROM MARATHI MODI TO ENGLISH//

కొండాపూర్ మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రామ రెవెన్యూ శివారులోని 190 సర్వే నంబర్లలో రైతుల నుండి ప్రైవేటు వ్యక్తులు భూమి కొనుగోలు చేశారు. అనుమతులు తీసుకోకుండానే ఫామ్ హౌస్ నిర్మాణం చేశారు. 190 / ఆ, 190ఆ1 లో పూర్తి విస్తీర్ణం రెండు ఎకరాలు అసైన్మెంట్ గా ఉన్న భూమి 2003- 2004లో పట్టా భూమిగా మార్చి కొనుగోలు చేశారు. ప్రస్తుతం మా భూమిలో మామిడి తోట సాగు చేస్తున్నారు. అసైన్డ్ భూమి గ్రామంలోని నిరుపేద రైతులకు ఇవ్వాలి కానీ అందుకు విరుద్ధంగా స్థానికేతరులైన హైదరాబాద్ కు చెందిన బడా బాబులకు అసైన్మెంట్ భూమిని ఎలా పట్టాగా మార్చారు అధికారులు విచారణ చేసి **అసలైన నిరుపేద రైతులకు ఆ భూమి చెందేలా చూడాలి.**

**189 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి నా పట్టా భూమి నా?**

**సేతువారులో పోరంబోకు ప్రభుత్వ భూమి గా ఉంది?**

**ఈ భూమి వివాదాస్పదంగా ఎందుకు మారింది?**

189 సర్వేనెంబర్ సుమారు 45 ఎకరాల వరకు ఉంటుంది 1955-56 కు ముందు సేతు వార్ పోరంబోకు భూమిగా ఉంది. 1955-56 తరువాత రికార్డు ప్రకారం ప్రభుత్వ భూమి 1989-90 తర్వాత రికార్డులో పట్టా భూమిగా మారింది 2018లో ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసిన భూమిని నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు పెట్టుకున్నారు కానీ అప్పుడున్న రెవెన్యూ అధికారులు రికార్డులు తనిఖీ చేసి 1955- 56 లో ప్రభుత్వ భూమిగా ఉండడం వల్ల నాల కన్వర్షన్ తిరస్కరించారు 2020లో ధరణి పోర్టల్ ఏర్పాటు చేశారు అప్పుడు ఈ సర్వే నంబర్ను ప్రొబిటేల్లో పెట్టేశారు. 2024 లో ప్రొబిటెడ్ లో ఉన్న 189 సర్వే నంబర్ అప్పటి రెవెన్యూ అధికారులు తీసివేశారు. తర్వాత రైతుల నుంచి కొనుగోలు చేసిన ప్రైవేటు వ్యక్తులు ఈ భూమిని వెంచర్ల ఏర్పాటు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. పూర్తిగా అనుమతులు తీసుకోకుండానే వెంచర్ పనులు కొనసాగడంతో అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని గత కొన్ని నెలల నుండి వార్తాపత్రికలలో కథనాలు రాయడంతో ఈ భూమి గురించి రికార్డుల కోసం ఆర్టిఐ ద్వారా వివరాలు కోరిన పూర్తి సమాచారం అధికారులు ఇవ్వకపోవడంతో ఈ భూమి ప్రభుత్వ భూమి లేక ప్రవేట్ భూమి అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి రికార్డుల ప్రకారం 1955- 56 లో ప్రభుత్వ భూమి 1989- 90లో ప్రైవేట్ భూమి గా మార్చారు.

ఎలా మారిందో అప్పుడున్న అధికారులు ఏ రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమిని ప్రైవేటుగా నిర్ధారించారు. రెవెన్యూ నిబంధనల ప్రకారం 189 సర్వే నెంబర్ ప్రభుత్వ భూముల లేక ప్రైవేటు భూముల పూర్తిగా తనిఖీలు చేసి ప్రభుత్వ భూమి అయితే ప్రభుత్వం ఆధీనం చేసుకోవాలి.. రైతులకు అసైన్ చేసి ఉంటే రైతులకు ఇవ్వాలి. రెవెన్యూ నిబంధనల ప్రకారం ఉన్నత అధికారులు రికార్డులన్నీ పరిశీలించి వివాదాస్పదంగా మారిన 189 సర్వేనెంబర్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# కాల్వ దారి కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని కలెక్టర్కు వినతి



కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని అంకిరెడ్డి పల్లి గ్రామ శివారులో ఉన్న తపాస్ పల్లి కాలువ దారిని కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం రెండు గ్రామాల రైతులు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు సర్వే నంబర్ 321, 3 22 గల అంకిరెడ్డిపల్లి శివారు నుండి తాపాస్ పెల్లి కెనాల్ పోవడంతో కెనాల్ దారి నుండి అంకిరెడ్డిపల్లి బం దా రం గ్రామానికి చెందిన రైతులు వారి వ్యవసాయ భూములకు వెళుతున్నామని అట్టి దారిని చేర్యాల మండలం తాడూరు గ్రామానికి చెందిన కొల్ల విజయేందర్ రెడ్డి జితేందర్ రెడ్డి ఇద్దరు వ్యక్తులు దారి లేకుండా పూర్తిగా కబ్జా చేసి మేము మా బావిల వద్ద కు పోకుండా వరి నాట్లు వేశారు దారి కబ్జా ఎందుకు చేశారు మేము మా బావుల వద్దకు ఎలా వెళ్లాలని వారిని అడగగా మాపై దౌర్జన్యం చేస్తున్నారని రైతులు తెలిపారు ఈ స్థలము మాదే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని మాపై అనేక దుర్భాషలాడారు ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు కూడా గత కొన్ని నెలకితమే తెలియజేశాము అధికారులు వచ్చి వారిని పిలిపించి కాల్వ కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి హద్దులు పెట్టి వెళ్లిపోయారు మళ్ళీ తిరిగి వారు యధావిధిగా అధికారులు పాతిన కనీలను సైతం పూర్తిగా తొలగించి మళ్లీ దారిని కబ్జా చేశారు కావున మాయందు దయ తలచి కబ్జా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని రైతుల విజ్ఞప్తి చేశారు ఈ సంఘటనలో రైతులు బట్ట యాదగిరి నర్ర పరమేశ్వర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాములు ప్రభాకర్ నరసింహులు యాదగిరి రాములు తదితరులున్నారు.

# రసభసాగా దాచారం గ్రామ సభ..



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపికకు నిర్వహించిన దాచారం గ్రామ సభ రసభసాగా మారి రద్దుదైంది. అందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు,బీఆర్ఎస్ నాయకులు అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటి సర్వేలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక చేయకుండా తూతూ మంత్రంగా లబ్ధిదారుల జాభిత ప్రకటించడం ప్రజలను ప్రభుత్వం మోసం చేయడమేనని..ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలు,రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# తూప్రాన్ మండలంలో ప్రారంభమైన గ్రామసభలు : ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపీడీవో శేషాద్రి



తూప్రాన్ మేజర్ న్యూస్ :తూప్రాన్ మండలంలోని మంగళవారం మూడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు వెంకటరత్నాపూర్, దాతర్ పల్లి, వట్టూర్, గ్రామాలలో ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు పెట్టుకున్న వాటిల్లో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామాలలో నాలుగు పథకాల కోసం గ్రామ సభలు ఏర్పాటు చేసి ఏ సమస్యలు ఉన్న పరిష్కరించడం ఎందుకు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శేషాద్రి ఎమ్మార్వో విజయలక్ష్మి లిస్టో పేరు లేని వారు మళ్లీ అప్లై చేసుకోవచ్చు అని ప్రజల నుంచి వినతి అభ్యంతరాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, ఏవో గంగమల్లు, ఏ ఈ ఓ సంతోష్. సెక్రటరీ, ఆర్ ఐ ప్రేమ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు

## ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలోని రెండు, మూడో వార్డులలో గ్రామసభ ఏర్పాటు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు నూతన రేషన్ కార్డుకు అర్హులైన వారందరూ అప్లికేషన్లు పెట్టుకోవాలన్నారు. ఇప్పటికే రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లులకు అప్లికేషన్లు పెట్టుకొని వారు ఈ కార్యక్రమంలో అప్లికేషన్లు పెట్టుకోవాలన్నారు. రేషన్ కార్డులలో ఆధార్ ఆడింగ్ చేసుకోవాలనుకున్నవారు కూడా రేషన్ కార్డులలో నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు అభిషేక్ షెట్కార్, రామకృష్ణ, నర్సింలు, మజీద్, నాయకులు తాహెర్, అంజయ్య, రామ్ చందర్, బాలయ్య, రాములు, శెట్టి శంకర్, వీర్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిలో మండలాన్ని ఆదర్శంగా నిలుపుదాం

## ఎంఈఓ బచ్చలి సత్తయ్య



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : విద్యారంగంలో కుకునూరుపల్లి మండలాన్ని ఆదర్శంగా నిలుపుదామని ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులను అన్ని అంశాల్లో గుణాత్మకమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కనీస సామర్థ్యాలతో పాటు పరిశీలనాత్మక బోధన సాగాలన్నారు. సమాజ భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల సమావేశాలను పకడ్బందీగా నిర్వహించి పిల్లల సామర్థ్యాలను చూపించాలన్నారు. అపార్ కార్డులు పూర్తయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేలా కృషి చేయాలన్నారు. ఇంగ్లీష్ పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించిన రవీందర్ ను ఈ సందర్భంగా సత్కరించారు. ఆర్పీలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బొల్లారం చరిత్రలో చారిత్రాత్మక రోజు

**- ఒకే రోజు 70 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ప్రారంభోత్సవాలు - ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్న ఘనత తమదే..**
**- అభివృద్ధిలో భాగస్వాములు కావాలి తప్ప అభివృద్ధి నిరోధకులు కారాదు.. - కాలుష్య జలాల నుండి ఇక శాశ్వత విముక్తి..**
**- అభివృద్ధిలో ఆదర్శంగా బొల్లారం మున్సిపాలిటీ.. - ప్రతి గల్లీకి సిసి రోడ్డు.. యుజిడీలు.. - ఆహ్లాదం కోసం పార్కులు.. : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ చరిత్రలోనే ఒకేరోజు 70 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేయడమే తనకు తెలుసునని.. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలకు నష్టం చేకూర్చిన వాళ్ళం అవుతామని వ్యాఖ్యానించారు.మంగళవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 46 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులకు శంకుస్థాపన చేశారు. పలు కాలనీలలో పూర్తయిన రోడ్లను ప్రారంభించారు. అనంతరం 26 కోట్ల 50 లక్షల రూపాయలతో జలమండలి ద్వారా నిర్మించిన రిజర్వాయర్ల నుండి ఇంటింటికి మంచినీటి సరఫరా వ్యవస్థను ప్రారంభించడంతోపాటు పంప్ హౌస్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం పాలకమండలితో కలిసి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం జరిగిందని తెలిపారు. 26 కోట్ల 50 లక్షల రూపాయలతో 2 భారీ రిజర్వాయర్లు, పంప్ హౌస్ నిర్మించి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కువ శాతం నిరుపేద, మధ్యతరగతి ప్రజలు జీవిస్తున్నారని.. వారి ఆర్థిక అభివృద్ధికి సైతం సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు.ప్రతి కాలనీలో సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆహ్లాదం కోసం పార్కులు నిర్మించామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిధులు కేటాయించామని తెలిపారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే ప్రజలు క్షమించరని తెలిపారు. భవిష్యత్తులోనూ బొల్లారం అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు వి. చంద్రారెడ్డి, వి.వేణు పాల్ రెడ్డి, వి.హనుమంత్ రెడ్డి, బి. సంధ్యా జైపాల్ రెడ్డి,పి.సంతోషా లక్ష్మారెడ్డి,వి.నిహారిక వరప్రసాద్ రెడ్డి, గోపాలమ్మ, నరసింహారాజు, బాలమణి రత్నం, సాయి కిరణ్ రెడ్డి, సతీష్, శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, ప్రభు నాయక్, ఆర్వో నర్సింలు, ఏఈ కిష్టయ్య,హెచ్ఎమ్డబ్ల్యూఎస్ జిఎం సుబ్బారాయుడు, స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పి. జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు కన్నా బిడ్డను చంపిన కసాయి తండ్రి

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ 30 రోజుల వ్యవధిలోనే అక్క వైష్ణవి (11) చెల్లి హరిత( 6) అనుమానాస్పద స్థితిలో మృతి రాయికోడ్ మండలంలోని సంగాపూర్ గ్రామంలో చోటు చేసుకున్న సంఘటన విషయం తెలిసిందే అయితే అమ్మమ్మ సమ్మమ్మకు అనుమానం రావడంతో స్థానిక పోలీసు స్టేషనీ ఆశ్రహించి ఫిర్యాదు చేసింది. సమ్మమ్మ ఫిర్యాదు మేరకు జహీరాబాద్ డిఎస్పీ రాంమోహన్ రెడ్డి మొన్న 3 రోజుల క్రితం ఘటన స్థలానికి పరిశీలించి గ్రామస్తులతో విచారణ చేశారు.గ్రామస్తుల వివరణ ప్రకారం కన్న తండ్రిపై అనుమానం రాగ ఇరోజు జహీరాబాద్ రూరల్ సీఐ హన్మంతు హంతకుడైన మాదుగడ్డ సతీష్ ను విచారణ చేయగా నా నేనే చంపానని ఒప్పుకున్నాడు. ఎందుకు చంపావు అని సిఐ అడుగగా దానికి బదులు ఇచ్చిన నిదితుడు గడుగా సతీష్ సంగాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి అనితను 12 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహాన్ని చేసుకున్నాను. ఇద్దరు సంతానం వైష్ణవి హరిత భార్యను నిత్యం అనుమానిస్తుండే వాడిని నా బాధను భరించలేక నా భార్య అనిత చెప్పకుండా ఇంట్లో నుంచి ఎక్కడికో పారిపోయింది. అప్పటినుంచి వైష్ణవి నేను కూడా వెళ్ళిపోతాను అని పలుమార్లు సంఘపు గ్రామం నుంచి సంగాపూర్ చౌరస్తా వరకు తన బట్టలు ఆధార్ కార్డు అన్ని



తీసుకొని వెళ్ళిపోతుంటే ఎన్నోసార్లు ఇంటికి తిరిగి తీసుకొచ్చేవాడిని అలా వెళ్లిపోవడంతో ఊర్లో అందరూ భార్య పారిపోయింది. పిల్లలు కూడా పారిపోతారని ఎలాన చేస్తున్నారని నాకు అనుకోని ఎలాగైనా నా కూతురు వైష్ణవి ని చంపాలని పన్నాగం పొంది 10/01/2025 తేదీన తెల్లవారుజామున 5 గంటలకు మీ అమ్మ దగ్గరికి తీసుకపోతా అని అబద్ధం చెప్పి సంగాపూర్ గ్రామంలో ఉన్న కేసి రెడ్డి బావిలో పారెసి నేనే హత్య చేశానాని ఒప్పుకున్నాడు అతనికి రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సిఐ హనుమంతు, స్థానిక ఎస్సై నారాయణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ : చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

కొండాపూర్ మెజర్ న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా రేషన్ కార్డు లు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రైతు భరోసా. ఇంగిరమ్మ ఇండ్లు. లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. మల్కాపూర్ లో నిర్వహించిన కార్యక్రమానికి టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై లబ్ధిదారుల ఉద్దేశించి మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని పేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా కింద ఎకరానికి సంవత్సరానికి 12, 000 ఈనెల 26 నుండి అందజేస్తున్నమన్నారు. గత ప్రభుత్వ హాయంలో పది సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని తాము అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



అందిస్తామని ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవని తెలిపారు. అర్హులు ఎవరు ఇబ్బంది పడవద్దని కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులు లబ్ధిదారులు దరఖాసుదారులు పాల్గొన్నారు.

# పరామర్శ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ :నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ అబ్బెంద గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోరంచ అమృత్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వారి స్వగ్రహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుదర్శన్, ఉప సర్పంచ్ హనుమంతు, మాజీ ఎంపీటీసీలు మల్లన్న సాగర్, సంజీవ్ నాయకులు ఏసు, నర్సింలు, మధు, మోహన్, ప్రశాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బొల్లారం మున్సిపల్ లో విద్యుత్ సరఫరా నిలిపివేత

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడలో నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏ డి ఈ మాధవరావు, బొల్లారం మున్సిపల్ ఏఈ రామకృష్ణ రెడ్డి ప్రకటనలో తెలిపారు.బొల్లారం మున్సిపల్ 33/11 కె.వి సబ్ స్టేషన్ -4 132/33 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల నేపథ్యంలో పారిశ్రామికవేత్తలు, గృహ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# తూప్రాన్ మున్సిపాలిటీ లో గ్రామసభలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ లోని 1వ వార్డు 2 వార్డు 3 వార్డు 4 వాడు లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు, పెట్టాలి ఇంకా గ్రామ సభ నిర్వహించారు, ప్రజా పాలనలో భాగంగా గ్రామసభలు నిర్వహించి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రజల నుంచి వినతి పత్రాలు అభ్యంతరాలు స్వీకరించారు, అనంతరం తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి మాట్లాడుతూ రేషన్ కార్డులు గాని ఏ సమస్యలున్న మళ్లీ అప్లై చేసుకోవచ్చు అని ఎవరు అధర్య పడవద్దు ఈ ప్రక్రియ నిరంత ప్రక్రియ అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, మొదటి వార్డులో రాఘవేందర్ గౌడ్, రెండో వార్డ్ లో మామిడి వెంకటేష్, మూడో వార్డులో ఉమా సత్య లింగం, మున్సిపల్ మేనేజర్ రఘు వర్ధన్ పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నాణ్యతను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో సీసీ రోడ్ల పనులను చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశానుసారం మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సిసి రోడ్ల నాణ్యతను పరిశీలించారు ఈ సందర్భంగా వైస్ చైర్మన్ దారం శంకర్ కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ పనులను నాణ్యతగా నిర్మించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వెంట మాజీ ఎంపీటీసీ పండరెడ్డి మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప, అశోక్ ,తదితరులు నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : ఎన్నికల్లో చిన్న ప్రతి హామీని నెరవేరుస్తున్నామని జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ లతోపాటు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించి అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గ్రామ సభలు సజావుగా జరగకుండా అడ్డుకోవాలని కార్యకర్తలను గ్రామ సభలకు రెచ్చగొడితే పంపించడం సిగ్గుచేటు అన్నారు. గ్రామ సభలలో అధికారులు ప్రవేశపెట్టిన లీస్టులో ఎవరైనా అర్హులైన వారి పేర్లు రాకపోతే తిరిగి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాలు రాలేదని ఎవరు చింతించవద్దన్నారు. ఎమ్మెల్యే అల్లా రాజేశ్వర్ రెడ్డి అసత్య ఆరోపణలు సరికావు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.